కనకదుర్గ అమ్మవారు గ్రామోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు : కట్టెంపూడి గ్రామంలో దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాత్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ అమ్మవారి ఆలయ కమిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

కొండమూదిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-పొన్నూరు : కొండమూది గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష జరిగింది. మండల ఎంపీడీఓ శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వైసీపీ నాయకులు బొద్దులూరి రంగారావు, మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంకల్పించిన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

తోపుడు బండ్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో శుక్రవారం తాడేపల్లి టీడీపీ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో 20వ వార్డుకు చెందిన బడే దుర్గా, కామిడి కాళిదాసు అనే చిరు వ్యాపారులకు రెండు తోపుడు బండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మేకా పుల్లారెడ్డి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, రాష్ట్ర టీఎన్‌టీయూసీ అధికార ప్రతినిధి అద్దంకి మురళి, నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి పోతాబత్తిని శ్రీనివాసరావు, 20వ వార్డు ప్రధాన కార్యదర్శి పువ్వాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చెంతకు తప్పిపోయిన బాలిక

విశాలాంధ్ర-మేడికొండూరు : తప్పిపోయిన బాలికను పేరేచర్లకు చెందిన ఆటో డ్రైవర్లు మేడికొండూరు పోలీసులకు అప్పగించారు. తన వయసు 10 సంవత్సరాలని, పేరు పందిరి నోయ అని, తల్లి పేరు శేషమ్మ, తండ్రి పేరు హనుమంతరావు అని బాలిక తెలియజేసినట్లు ఏఎస్సై శ్రీనివాసరాజు తెలిపారు. తన తల్లిదండ్రులు కలిసి ఉండటం లేదని, తండ్రి మీద కోపంతో తల్లి వద్దకు వెళ్లాలని బయలుదేరినట్లు బాలిక పోలీసులకు తెలియజేసింది. బాలిక గుంటూరు సాయిబాబా గుడి వద్ద ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతుంది. ఈ విషయమై స్పందించిన ఏఎస్సై శ్రీనివాసరాజు బాలిక తల్లిదండ్రులను సంప్రదించే పనిలో నిమగ్నమయ్యారు.

రేషన్ డీలర్లకు దిశానిర్దేశం

విశాలాంధ్ర-మేడికొండూరు : మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస శర్మ అన్ని గ్రామాల రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నెలవారీ సమీక్షలో భాగంగా పౌరసరఫరాలకు సంబంధించి మండలంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రత్యేక పాత్ర పోషించి రేషన్ సరుకులను సక్రమంగా ప్రజలకు అందించాలని తహశీల్దార్ తెలియజేశారు. రేషన్ పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని తహశీల్దార్ రేషన్ డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు, పౌరసరఫరాల అధికారి అనిల్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

విశాలాంధ్ర, తెనాలి : జయప్రకాష్ నగర్ వద్ద జీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభమయ్యాయి. టోర్నమెంట్స్‌ను 1వ వార్డు కౌన్సిలర్ గద్దేటి సురేంద్ర, 39వ వార్డు కౌన్సిలర్ గద్దేటి ఝాన్సీరాణి ప్రారంభించారు. సురేంద్ర మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. పట్టణ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉందన్నారు. కార్యక్రమంలో చావలి మురళీకృష్ణ, ప్రభాకర్, రమేష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ పోలీస్‌స్టేషన్ ఓపెన్ హౌస్ ప్రదర్శన

విశాలాంధ్ర-పొన్నూరు : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ప్రజల మానప్రాణాలను రక్షించే త్యాగధనులైన పోలీసుల చరిత్రను వివరించారు. ఓపెన్ హౌస్ ప్రదర్శనలలో భాగంగా ఎఫ్ఐఆర్, రివాల్వర్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఎస్సైలు షేక్ హసీం, రాంబ్రహ్మం, సిబ్బంది ఉన్నారు.

పాఠశాల రికార్డులు పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉర్దూ విభాగాన్ని ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల రికార్డులు పక్కాగా నిర్వహించాలని, మధ్యాహ్న భోజన ఆహార పదార్థాల నాణ్యత ప్రతిరోజు సరి చూసుకోవాలని అన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి విద్యార్థులను రానున్న సమ్మేటివ్ పరీక్షలకి సన్నద్ధం చేయాలని సూచించారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్ పిల్లలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బీజాపూరి చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రవి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీజీహెచ్‌లోని శుశృత హాలులో హెచ్ఐవీ, ఎయిడ్స్ పిల్లలకు పౌష్టికాహారం, భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌న న్యూరో సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ లక్ష్మీగౌరీ, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ వెంకట రమణ, (ఏఆర్‌టీ)డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ రమ్య, డీపీఎం మధు, డీఐఎస్ వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

4న చేనేత కార్మికుల నిరసన ప్రదర్శన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత కార్మికులకు 50 శాతం వేతనాలు పెంచాలని చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ సమావేశం నిర్ణయించింది. సమావేశం శుక్రవారం రాత్రి మంగళగిరి సీపీఎం కార్యాలయంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశ నిర్ణయాలను చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ పి.బాలకృష్ణ వెల్లడించారు. బాలకృష్ణ మాట్లాడుతూ మంగళగిరిలో చేనేత వస్త్ర ఉత్పత్తిదారులు అసోసియేషన్, చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ రెండు సంవత్సరాలకు ఒకసారి వేతనాలు పెంపుదలకు ఒప్పందం చేసుకుని అమలు జరుపుతారని తెలిపారు. ఆ క్రమంలో ఒప్పందం నవంబర్ 19 ముగిసిందని, తిరిగి ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి నిత్యవసర సరుకులు విపరీతంగా పెరిగాయని తెలిపారు. గ్యాస్ ధర రూ.1250లకు పెరిగిందని, కరెంట్ చార్జీలు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు చాలక చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సమావేశం అభిప్రాయపడినట్టుగా తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనంపై 50 శాతం పెంచాలని కోరుతూ నవంబర్ 4వ తేదీ ఉదయం 9 గంటలకు పాత మంగళగిరి కళ్యాణ మండపం వద్ద నుంచి చేనేత కార్మికుల ప్రదర్శన జరిపి, చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల అసోసియేషన్ వారికి వినతి పత్రం ఇవ్వనున్నట్లుగా తెలిపారు. చేనేత కార్మికులు చేనేత ప్రదర్శనలో పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకట కృష్ణ, దొడ్డి ఈశ్వరరావు, ఏరియా చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకటేశ్వరరావు, డి.రామారావు, తెలుగు నాడు చేనేత కార్మిక సంఘం నాయకులు జి.ధనుంజయరావు, జేవీ సుబ్బారావు, చేనేత కాంగ్రెస్ నాయకులు ఆర్.పూర్ణచంద్రరావు, బి.భారతీదేరు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం నాయకులు కె.కోటేశ్వరరావు, ఎం.దుర్గాప్రసాద్, ఎస్.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించాలి

విశాలాంధ్ర, తెనాలి : ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈ నెల 31వ తేదీన ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ తెనాలి ప్రాంత అధ్యక్షులు ఎస్.గురుబ్రహ్మం పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. భారతదేశంలో మొట్టమొదటి కార్మికసంఘంగా ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31వ తేదీన ముంబాయి నగరంలో సాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షులుగా స్థాపించారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారతదేశమంతటా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ 44 చట్టాలను దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్నదని ఆ సంఘ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కార్మికుల బాధ్యత అన్నారు. ఏఐటీయూసీ నాయకులు బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ నేటి బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఇది సహించరాని విషయంగా పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే ఎత్తివేయాలని కార్మికులకు రక్షణ చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. పోస్టల్ నాయకులు యు.సత్యనారాయణ మాట్లాడుతూ ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం నాడు తెనాలి పరిసర ప్రాంతాల కార్మిక సంఘాలన్నీ జెండాలను ఆవిష్కరించాలని కోరారు. సభలు, సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎం.శ్రీకాంత్, కె.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు ఎంతో మేలు

విశాలాంధ్ర, తెనాలి : జగనన్న సురక్ష శ్రీరామరక్ష శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. వైఎస్సార్ సిపి పరిపాలనలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సహాయ సహకారాలు అందిస్తుందని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెనాలి మండలం, జగ్గడిగుంటపాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జనరల్ ఓపి 147 మంది, గైనకాలజి ఓపి 39మంది, ఫిజీషియన్ ఓపి 128మంది, ఆప్తమలజి ఓపి 121మందిని పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు, మున్సిపల్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, దాసరి వీరవసంతరావు, హెల్త్ ఆఫీసర్ కారుమూరు హెలెన్ నిర్మల, మున్సిపల్ అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: రవీంద్రనాథ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన మంచిని ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన సమయం ఆసన్నమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు క్లస్టర్-4వ అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. విపక్షాలు అబద్ధాలతో విష ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగితే... మనమంతా నిజం చెబుతూ ప్రతి గడపకూ..ప్రతి గుండెను తట్టి మేల్కొలపాలని అన్నారు. బృందావన్ గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైసీపీ గుంటూరు క్లస్టర్-4వ కమిటీ ప్రతినిధుల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే రానున్న ఎన్నికలు అత్యంత కీలకమైనవని తెలిపారు. పేదల పక్షాన ఒంటరి పోరాటం చేస్తున్న వైఎస్ జగన్‌కు మద్దతుగా అన్ని వర్గాల మద్దతు కూడగట్టి పెత్తందారుల పక్షాన బరిలో దిగుతున్న విలువలు లేని విపక్షాలకు తగిన గుణపాఠం నేర్పించాలని కోరారు. సమావేశంలో గుంటూరు క్లస్టర్స్ అధ్యక్షులు బత్తుల దేవానంద్, నూనె ఉమామహేశ్వరరెడ్డి, గుడిపాటి భాస్కర్, బైరెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), మార్కెట్‌బాబు, మాజీ కార్పొరేటర్ ఉడతా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీనియర్ ఉమెన్ పుట్‌బాల్ సెలక్షన్స్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈ నెల 28వ తేదీన గుంటూరు బీఆర్ స్టేడియంలో గుంటూరు జిల్లా సీనియర్ ఉమెన్ ఫుట్‌బాల్ సెలక్షన్స్ జరుగుతాయని గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కుమ్మర క్రాంతి కుమార్, సెక్రెటరీ దుర్గా మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2, 3వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరగబోయే ఏపీ స్టేట్ లెవెల్ ఉమెన్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని ఆసక్తి గల ఉమెన్ ఫుట్బాల్ ప్లేయర్స్ శనివారం సాయంత్రం 4 గంటలకు బీఆర్ స్టేడియం ఫుట్బాల్ గ్రౌండ్లో రిపోర్టు చేయవలసినదిగా తెలియజేశారు. వివరాలకు మొబైల్ నెం.9642931771లో సంప్రదించాలన్నారు.

విద్యుదాఘాతానికి గురై కూలీ మృతి

విశాలాంధ్ర-తాడికొండ : కూలి పనులకు వచ్చి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై కూలి మృతి చెందిన సంఘటన. తాడికొండ ఎస్సై నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నగరానికి చెందిన జిక్కి రెడ్డి వీరారెడ్డి(48) అనే వ్యక్తి రోజు మాదిరిగానే లాం సమీపంలోని తాటిరెడ్డిపాలెం జగనన్న కాలనీలో కూలి పని నిమిత్తం వస్తున్నాడు. నీళ్లు పెట్టే సందర్భంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ శుక్రవారం తెలిపారు.

కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై కేసులు నమోదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కాజా టోల్‌ప్లాజా, పేరేచర్ల జంక్షన్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 153 బస్సులుపై కేసులు నమోదు చేసినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం తెలిపారు. దసరా పండుగ సందర్భంగా మోటారు వాహన తనిఖీ అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. దసరా రద్దీని ఆసరాగా చేసుకుని కాంట్రాక్ట్ క్యారేజ్ నిర్వాహకులు ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేసినందుకు కఠిన చర్యలు తీసుకున్నట్లు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం వెల్లడించారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక బాధ్యత కలిగిన స్వచ్ఛంద సేవా సంస్థలు, యువజన సంఘాలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రిలో వలంటీర్లుగా పని చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఓపీ విభాగం వద్ద నెలకున్న రోగుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వలంటీర్ల సేవలుపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మరింతగా సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో మానవ సేవయే మాధవ సేవ దృక్పథంతో నవంబర్ ఒకటో తేదీ నుంచి బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. వలంటీర్ల వ్యవస్థను నెలకొల్పి దానికి నోడల్ ఆఫీసర్‌గా ఒకరిని నియమిస్తామని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, హెచ్‌డిఎస్ చైర్మన్ ఎం.వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి కార్యాచరణలోకి తీసుకొస్తామన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీరి సేవలను వినియోగించుకుంటామని ఆయన వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై రోగులకు నమ్మకం పెరగడంతో రోజుకు మూడు వేల మందికి పైగా వస్తున్నారని, దీంతో రోగులకు సరైన సమాచారం ఇచ్చేందుకు ఆసుపత్రి సిబ్బంది కొంత మేర కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ వెంకట రమణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సమీనా బేగం, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

మాజేటి గురవయ్య సేవలు సాటిలేనివి

విశాలాంధ్ర-గుంటూరు : తాను పెద్దగా చదువుకో లేకపోయినా భారత స్వాతంత్రానికి పూర్వమే విద్య పరమార్థాన్ని గ్రహించి విద్య, ధార్మిక, సామాజిక రంగాలకు పునాదులు వేసి వాటి అభివృద్ధికి బాటలు వేసిన కీర్తిశేషులు మాజేటి గురవయ్య సేవలు వర్తమాన భవిష్యత్‌తరాలకు స్ఫూర్తిదాయకమని ప్రముఖ హోమియో వైద్యులు, పూర్వ విద్యార్థి డాక్టర్ ఎండీవీ రమణరావు అన్నారు. స్థానిక బ్రాడీపేట శ్రీ మాజేటి గురవయ్య డిగ్రీ కళాశాలలో కీర్తిశేషులు మాజేటి గురవయ్య 74వ స్మారకోపన్యాస సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రమణరావు మాట్లాడుతూ అన్ని సామాజిక రుగ్మతలకు సరైన మందు విద్యావంతులు అవ్వడమేనని చెప్పారు. విద్యార్థి దశలో చరవాణి, టీవీలకు దూరంగా ఉండే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించగలరని అన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల కార్యదర్శి మాజేటి వెంకట రామకోటి ముత్యాలు మాట్లాడుతూ తమ తండ్రి స్థాపించిన విద్యాలయాలు, దేవాలయాలు, సత్రాల సేవలు తనతో పాటు తన వారసులు కొనసాగిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులకు జ్ఞాపికలు అందజేశారు. సభకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంచాల బోసుబాబు అధ్యక్షత వహించగా డాక్టర్ పి.కమలవల్లి, గురవయ్య హైస్కూల్ కరస్పాండెంట్ ఎంవీఎస్ రామప్రసాద్, హిందూ హైస్కూల్ కౌన్సిల్ కార్యదర్శి కేఎస్ఆర్ కుటుంబరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవపెద్ది విజయలక్ష్మి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-చేబ్రోలు : స్పందనలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి అన్నారు. మండల కేంద్రం చేబ్రోలులోని గాలి గోపురం వద్ద శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కొందరు రైతులు పొలాలకు సాగునీరు అందించాలని ఆమెను కోరారు. గ్రామంలో మంచినీటి చెరువుని శుభ్రం చేసి తాగునీరు అందించాలని, రెవిన్యూ భూములను కొందరు వ్యక్తులకు కేటాయించడంపై అభ్యంతరాలను తెలిపారు. అప్పాపురం కాలువలు కొందరు వ్యక్తులు కళాశాలల నుంచి ప్రైవేటు కంపెనీల నుంచి వ్యర్థపు నీరుని పెట్టడంపై ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, మండల ప్రత్యేక అధికారి పల్లవి, తహశీల్దార్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాఫ్ ముసాయిదా జాబితాలు

విశాలాంధ్ర-తుళ్లూరు : ఈ నెల 26వ తేదీ నుంచి 29 వరకు ఖరీఫ్ 2023 ఈ-క్రాఫ్ ముసాయిదా జాబితాలను రైతులకు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ శాఖాధికారి కె.శ్రీ రంజని చెప్పారు. శుక్రవారం మండలంలోని రాయపూడి, లింగాయపాలెం, పెదపరిమి, వడ్డమాను, హరిశంద్రపురం గ్రామాలలో సామాజిక తనిఖీ నిమిత్తం పంట నమోదు ముసాయిదా జాబితాలను రైతు భరోసా కేంద్రాలతో పాటు గ్రామ సచివాలయాలలో ఉంచామని చెప్పారు. జాబితాలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రీవెన్స్‌లో నమోదు చేయించుకొని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల ద్వారా పరిష్కరించుకోవచ్చని రైతులకు ఏవో సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ, రెవెన్యూ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి వడ్డేశ్వరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఓ బహుళ అంతస్తు నుంచి గుండిమెడకు చెందిన ఓ మహిళ దూకి ఆత్మ హత్య చేసుకుంది. తాడేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని మణిపాల్ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాడేపల్లి సీఐ శేషగిరిరావు తెలిపారు.

కేఎల్‌యూలో ఆయుధాల ప్రదర్శన

విశాలాంధ్ర-తాడేపల్లి : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో బాగంగా శుక్రవారం మంగళగిరి 6వ బెటాలియన్‌కు చెందిన పోలీసు అధికారులు వడ్డేశ్వరంలోని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులకు ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. పోలీసులు విధినిర్వహణలో శాంతిభద్రతల కోసం ఉపయోగించే ఆయుధాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి 6వ బెటాలియన్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ డీఎస్పీ పీవీ హనుమంతు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ఏపీ విపత్తుల నిర్వహణ సిబ్బంది చేపట్టే చర్యల గురించి వివరించారు. దాంతో పాటు విపత్తుల సమయంలో ప్రజలకు సేవలందించడానికి, ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడటానికి ఉపయోగించే వివిధ పరికరాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన శాంతిభద్రతలను కాపాడడానికి పోలీసులు ఉపయోగించే వివిధ ఆయుదాలు, రైఫిళ్లతో పాటు ఏకే47 వంటి అత్యాధునిక మెషిన్‌గన్‌ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాదిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు నిర్వర్తించే విధుల గురించి విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీలో వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, మంగళగిరి 6వ బెటాలియన్ ఆర్ఐలు పి.చంద్రారావు, జి.సుభాష్ చంద్రబోస్, ఆర్ఎస్ఐ ఎం.లోకేష్, ఏఆర్ఎస్ఐలు పి.రఘుబాబు, ఎస్.మూర్తి, వైవీ సుబ్రమణ్యం, హాబీక్లబ్ ఇంచార్జి డాక్టర్ ఆర్.సుబాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

భర్త మృతి... భార్యకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర-మంగళగిరి : కాజ టోల్ ప్లాజా సమీపంలో ఆగి ఉన్న లారీని ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటనలో భర్త మృతి చెందగా భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. మంగళగిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల మేరకు విజయవాడ నగరంలోని రాణిగారి తోటకు చెందిన అంబటి ఆంజనేయులు(31) శిరీష దంపతులు కనిగిరిలోని బంధువుల వివాహానికి హాజరై శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై తిరిగి విజయవాడకు బయలుదేరారు. మార్గమధ్యలోని మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధి కాజ టోల్ ప్లాజా సమీపంలోకి వచ్చేసరికి అప్పటికే రోడ్డు పక్కనే పార్కింగ్ చేసి ఉన్న విజయవాడ కార్పొరేషన్ చెత్త లారీని ఢీకొట్టారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న ఆంజనేయులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా భార్య శిరీషకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఆంజనేయులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్రంగా గాయపడిన శిరీషను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు ఆంజనేయులు కూల్‌డ్రింక్స్ షాపు నిర్వహిస్తుండగా భార్య శిరీష బ్యాంకు మేనేజర్‌గా విధులు నిర్వహిస్తుందని, వీరికి ఇద్దరు ఆడపిల్లలు కలరని రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడిగా అంకమ్మరావు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ఏఐటీయూసీ ప్రత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షునిగా కుంచాల అంకమ్మరావు, జాయింట్ సెక్రటరీగా నాగిరెడ్డి, ఆటో యూనియన్ కార్యదర్శిగా మేడా తాతారావు ఎన్నికయ్యారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 31న ఏఐటీయూసీ 104వ వ్యవస్థాపక దినోత్సవం జరుగుతుందని, కార్మికులందరూ ఆ రోజు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ కార్మికులందరూ సంఘటితంగా ఉంటే హక్కులు సాధించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎస్.అంజిబాబు, మండల కార్యదర్శి ఎం.అంకమ్మరావు, నియోజకవర్గ రిక్షా యూనియన్, పెయింటింగ్ వర్కర్స్, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

5జీ ల్యాబ్ స్థాపనకు విజ్ఞాన్స్ వర్సిటీ ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీను భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ మినిస్ట్రీ విభాగం వారు నూతన ఆవిష్కరణలు, పరిశోధనలను మరింత విస్తృతం చేసేందుకు 5జీ ల్యాబ్ స్థాపనకు ఎంపిక చేసిందని భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-2023 గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో పాటు దేశంలోని 100 యూనివర్సిటీల్లో 5జీ ల్యాబ్స్ స్థాపనకు కృషి చేస్తున్నట్లు ప్రకటించారని వెల్లడించారు. ఆన్‌లైన్ మోడ్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో వీక్షించారు. విజయవాడలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ రూరల్ అండ్ టెక్నాలజీ డైరక్టర్ రామక్రిష్ణ మాజేటి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. గ్లోబల్ డిజిటల్ గ్రామీణ ప్రాంతాలతో పాటు రిమోట్ ఏరియాలలో 5జీ టెక్నాలజీ వినియోగదారులను పెంచడంతో పాటు అకడమియా - ఇండస్ట్రీలను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేసి 6జీ టెక్నాలజీకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్యమే మహా భాగ్యం లక్ష్యంగా: కత్తెర

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఆరోగ్యమే మహా భాగ్యం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని బేతపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా అన్ని వర్గాల వారికి సమానంగా ఇంటి వద్దకే కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్న ఘనత జగనన్నదేనన్నారు. వైద్య శిబిరాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందుల కిట్లను పొందడం ప్రశంసనీయమని సీఎం సేవలను కొనియాడారు. టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు ప్రజల సొమ్మును మింగేసి నేడు జైల్లో ఊచలు లెక్క పెడుతున్నాడని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమంతో అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సురేష్‌కుమార్ కోరారు. ఆరోగ్య పరంగా ఐసిడియస్ అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన వివిధ రకాల పౌష్టికాహార స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి, షేక్.షమెలా నర్గీస్, జడ్పిటిసి దాసరి కత్రేణమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి, అంజిరెడ్డి, బాపూజీరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, బేతపూడి సొసైటీ చైర్మన్ షేక్. ఖాజావలి, సర్పంచ్ గంధూళి ఆదంబీ, గంధూళి మస్తాన్‌వలి, ఎంపిటిసి కాశీంషహీద్, షరీప్, చిన సుభానీ, వినుకొండ సుభానీ, నూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యంపై అధికారుల నిర్లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మనిషి జీవన విధానానికి ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిల్లో శబ్ద కాలుష్యం చాలా తీవ్రమైందని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని' అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తట్టుకోలేనంత శబ్ద ధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమని అన్నారు. రోడ్డు మీద ప్రయాణించాలంటే వాహనాల సైలెన్సర్ల శబ్దం, పార్టీల మీటింగులు, పండుగల పందిళ్లు, ఊరేగింపులతో, ప్రార్థన సమావేశాల్లో డీజే స్పీకర్లు పెట్టి విపరీతమైన హోరు శబ్దాలతో ఇబ్బందులు పాలుచేస్తున్నారని దుయ్యబట్టారు. స్పోర్ట్స్ బైకుల పైన తమ ప్రాణాలను.. ఎదుటి వాళ్ళ ప్రాణాలను సైతం లెక్కచేయక సైలెన్సర్లు విప్పి మరీ రోడ్డు మీద విన్యాసాలు సృష్టిస్తున్నా అధికారులు చూస్తూ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సంగీత వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ళు ఇలా అన్ని రకాలుగా మనిషి శబ్దం కోరల్లో చిక్కిశల్యమై భరించలేని శబ్దాలతో చెవి వినికిడిని, కంటి చూపును కోల్పోతున్న వారు పెద్ద సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు కుంచాల రాంబాబు,S/o.వీరా స్వామి, R/o.సాతులూరు గ్రామం, నాదెండ్ల (మం), గుంటూరు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియచేయు సది ఏమనగా, నాక్లయింటు తన దిగువ షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలం యొక్క లింక్ దస్తావేజు సత్తెనపల్లి సబ్-రిజిస్ట్రార్ నెం.1449/1998 తేది. 06.05.1998ను ఫొటోస్టాట్ కాపీలు పొందు టకు తీసుకెళ్ళు క్రమములో పొన్నూరు పట్టణం లోని బస్టాండ్ సెంటర్ నందు ది.05.10.2023న పోగొట్టుకోవడమైనది. మాక్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికినను దొరికి యుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పైచెప్పబడిన విక్రయ దస్తావేజు నెం.1449/1998 తేది.06.05.1998 ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ (7095758996) ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునా మాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

షెడ్యూలు: సత్తెనపల్లి మునిసిపాలిటీ, సత్తెనపల్లి గ్రామ డి.నెం.207-A1 నందు చ.గ.34.0లులో డోర్ నెం.18-2-114/1 గల RCC డాబా ఇంటికి హద్దులు.తూర్పు:భవిరిశెట్టి శివ సుబ్బా రావు వగైరాల ఆస్తి, పడమర:బజారు, ఉత్తరం: కిలన అప్పారావుఆస్తి, దక్షిణం:కొప్పురావురి కనకయ్య ఆస్తి, జాయింట్ గోడ.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వకేట్
కొత్తపేట, వినుకొండ. సెల్: 9030214799

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

ఈ క్రాఫ్ ముసాయిదా జాబితా పరిశీలన

విశాలాంధ్ర-దుర్గి : ఖరీఫ్ సీజన్ క్రింద మండలంలో ఈ క్రాఫ్ నమోదుపై ఈ నెల 29 వరకు అన్ని గ్రామ రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ ముసాయిదా జాబితా పరిశీలనా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌కు గాను 10,193 హెక్టరులో ఈక్రాఫ్ నమోదు చేపించుకున్న ఆయా రైతుల పేర్లు, పంట నమోదు వివరాలను, రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శిస్తారన్నారు. గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు. పంట నమోదు వివరాల పట్ల ఏమైనా అభ్యంతరాలు ఉంటే రైతు భరోసా కేంద్రంలో ఉన్న వీఏఏ, వీహెచ్ఏ, బీఎస్ఏలకు వ్రాతపూర్వకంగా ఆర్జీ ద్వారా తెలియపరచి వెంటనే సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-దుర్గి : పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై ఎం.శివ ఆధ్వర్యంలో సమాజంలో స్త్రీలు, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజల పాత్ర ఎంతవరకు ఉంటుందని దానిపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు స్టేషన్‌లో సాధారణ పనిలో భాగంగా ఎఫ్ఐఆర్ అంటే ఏమిటి, ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేయాలి, వైర్లెస్ సెట్ ఉపయోగించే విధానాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజం కోసం, భావితరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులు ఆకలింపు చేసుకోవాలని, ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలో మర్రిచెట్టుపాలెం, బుచ్చిపాపన్నపాలెం, రొంపిచర్ల, సుబ్బయ్యపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో గల గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిడుగురాళ్ళలో గల 220/132/33 కేవీ విద్యుత్ స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని అన్నారు. త్రీ ఫేస్ వినియోగదారులకు తెల్లవారుజామున 12 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఇస్తారన్నారు. అనంతరం నిలిపివేస్తారన్నారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

బలుసుపాడు వీఆర్వో మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని జలాలపురం గ్రామానికి చెందిన వీఆర్వో పాటిబండ్ల బాలస్వామి అనారోగ్యముతో శుక్రవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు నంబూరు శంకరరావు తహశీల్ధార్ జియా ఉల్ హక్, సూపరింటెండెంట్ నిర్మలా కృష్ణ, క్రోసూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ ఈద సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, నూతలపాటి వెంకటశివరావు, చిన్న తదితరులు పాల్గొని బాలస్వామి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్ధార్ మాట్లాడుతూ బాలస్వామి మండల పరిధిలోని బలుసుపాడు గ్రామ వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్నారని అందరికీ తలలో నాలుకలాగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించే వారని ఆయన మృతి బాధాకరమని అన్నారు. బాలస్వామి భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కాంగ్రెస్ రామబాణం బీసీల కులగణన

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అత్యున్నత విధాన నిర్ణాయక మండలి సభ్యులుగా నియమితులైన వెంటనే బీసీల కులగణన చేపట్టాలని పార్టీ నిర్ణయించడం శుభపరిణామమని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా బీసీ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఈ నెల 29వ తేదీ ఆదివారం గుంటూరులో సంయుక్తంగా నిర్వహిస్తున్న రఘువీరారెడ్డి అభినందన సభా కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కులగణన నిర్ణయం పార్టీని విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించగలదనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి అనిల్ కుమార్, ఎం.రాధాకృష్ణ, జాస్తి నాగాంజనేయులు, మధుమాల ప్రసన్నాంజనేయులు, ఇంటూరి భవాని తదితరులు పాల్గొన్నారు.

అందని ద్రాక్షగా మారిన ఆటోనగర్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : వెయ్యి కుటుంబాలకు ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఆటోనగర్ ఎందుకు కార్మికులకు ఇవ్వడం లేదని, గతంలో ఎన్నికల సమయంలో మంత్రి విడదల రజని ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నలమాల తిరుపతిరావు, సిద్ధి ఆత్మలింగాచారి తదితరులతో కలసి రావుసుబ్రహ్మణ్యం ఆటోనగర్‌ని సందర్శించారు. గత ప్రభుత్వం 42 ఎకరాలు ఆటోనగర్ ఏర్పాటు చేసి సెంటు భూమికి రూ.40 వేల చొప్పున చెల్లించాలని ధరావత్తు కింద పది శాతం వసూలు చేసిన విషయాన్ని వదిలిపెట్టి ఇప్పుడు సెంటుకి రూ.60 వేలు చెల్లిస్తే అగ్రిమెంట్ చేస్తామని రెండు సెంట్లు మాత్రమే ఇస్తామని, రెండేళ్ల లోపు మొత్తం నగదు చెల్లిస్తే పది సంవత్సరాలు తరువాత రిజిస్ట్రేషన్ చేస్తామని అధికారులు, అధికార వైసీపీ నేతలు కార్మికులకు ఆటోనగర్ అందని ద్రాక్ష మాదిరిగా చేస్తున్నారని అన్నారు. రూ.60 వేలు సెంటుకి చెల్లించకపోతే ఆన్‌లైన్‌లో వేలం వేస్తామని బెదిరించడం సరికాదన్నారు. ఆటోనగర్ ఇవ్వకుండానే కాలయాపన చేసిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఎలా ముందుకు వెళుతుందో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఆటోనగర్ పాత వాగ్దానం ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పరగటిచర్లలో బంగారు తల్లి కార్యక్రమం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని పరగటిచర్ల గ్రామంలో శుక్రవారం బంగారు తల్లి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.శేషిరెడ్డి పాల్గొని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బంగారు తల్లిపై గ్రామస్థులకు అవగాహన కలిగించారు. అదేవిధంగా బంగారు తల్లి ప్రోగ్రెస్ కార్డు అవశ్యకత గురించి తల్లులకు, విద్యార్థినీలకు వివరించారు. వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.అంకారావు, రెవెన్యూ అధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియాపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-తాడేపల్లి : నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం ఉండవల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో పెనుమాక సెక్టార్ అంగన్‌వాడీ టీచర్స్‌కు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై శుక్రవారం వర్క్షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో వజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాల వినియోగాన్ని నివారించాలని అన్నారు. మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయనిఅన్నారు. అంగన్‌వాడీ పెనుమాక సెక్టార్ సూపర్‌వైజర్ బి.నిర్మల మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చాలా మంది మానసిక ఒత్తిడికి గురై డ్రగ్స్‌కు బానిసలై జీవితాన్ని వృధా చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టు రైతులకు నీరందించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగు రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి అధ్యక్షతన శుక్రవారం నియోజక వర్గాల ఇంచార్జిలు, రైతు నాయకులు విస్తృత స్థాయి సమావేశంలో జరిగింది. ప్రస్తుతం సాగు నీరు, త్రాగు నీరు లేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి సాగు నీరు, త్రాగు నీరు వెంటనే విడుదల చేయాలని, పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ రోజు రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని, రైతులను ఆదుకోలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని అన్నారు. కళ్ళ ముందు పంట ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు అంబటి రాంబాబు, విడుదల రజిని కష్టాల్లో ఉన్న రైతుల గురించి స్పందించలేదన్నారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రాష్ట్రంలో అతివృష్టి లేదా అనావృష్టి జరిగిందన్నారు. కనీసం ఆరుదలకి అయినా నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలనే స్పృహ కూడా వైసీపీ నేతలకు లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అనేది ఒక వ్యాపార కంపెనీగా మారిందని, ప్రతి రోజూ డబ్బులు ఎంత వస్తున్నాయి అనేది మాత్రమే చుసుకుంటున్నారన్నారు. జగన్ సీఎం అయ్యాక రైతులు నట్టేట మునిగారన్నారు. నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ఆర్.బి.కే లో రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పని ముట్లు కూడా ఇవ్వడం లేదని, మేము రైతు ప్రభుత్వం అని సీఎం జగన్ పదే పదే డబ్బాలు కొడతారు తప్ప రైతుల కష్టాలు పట్టించుకోవటం లేదన్నారు. జిల్లాలో రైతులు ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని, ఒక్క అధికారి అయినా నష్ట పోయిన రైతులను పరామర్శించారా అని అన్నారు. కళ్లుండి చూడలేదు, చెవులు ఉండి వినలేదు అన్నట్టుగా వైసీపీ ప్రభుత్వ తీరు ఉందన్నారు. పంట దెబ్బతిన్న రైతులను కలెక్టర్ స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధులు గొట్టిపాటి జనార్ధన్ బాబు, పెమ్మసాని నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు ముంద్రు సుబ్బారావు, కన్నెదర వసంతరావు, కార్యదర్శులు కోమటినేని శ్రీనివాసరావు, గుర్రం నాగ పూర్ణచంద్రరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, జిల్లా తెలుగు రైతు నాయకులు మందలపు వెంకటరత్నం, కోడె హనుమంతరావు, తిరుమలశెట్టి ఏడుకొండలు, ఐనాల కోటేశ్వరావు, రుద్రాల అచ్చారావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు తోక వెంకట్రావు, రావిపాటి నానయ్య, గోపాలం శివయ్య, మామిడి చంద్ర శేఖర్, కారుమంచి శివయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలో పలు ప్రవేట్ కార్య క్రమాలలో నర్సరావపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు శుక్రవారం పాల్గొన్నారు. పట్టణానికి విచ్చేసిన ఎంపిని వైసిపినాయకులు స్వాగతం పలికారు. నాగార్జున సాగర్ కుడికాలువ కట్ట ప్రక్కన నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయాన్ని దర్శించుకున్నారు, జడ్పిటిసి షఫి, చెన్నకేశవ దేవస్థాన ట్రస్టుబోర్డు చైర్మన్ చల్లా వరప్రసాద్ ఎంపిని దుశ్శాలువతో సత్కరించారు. ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. మోడల్ పాఠశాలకు ప్రక్కన ఉన్న నాగులేరుపై చెక్‌డ్యామ్ నిర్మించాలని రైతు నాగేశ్వరరావు వినతి పత్రాన్ని అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన మైనర్‌ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తానని హామినిచ్చారు. పేటసన్నెగండ్ల ఎంపిటిసి గాడిపర్తి పూర్ణయ్య యొక్క గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావతు ప్రమీలాతేజనాయక్, గురజాల మున్సిపల్ వైస్ చైర్మన్ బడేజాని, మాచర్ల మాజి మున్సిపల్ చైర్మన్ తురకా కిశోర్, చింతపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు, రామిరెడ్డి, అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖర్‌రెడ్డి, కొమెర పిచ్చయ్య, బత్తుల బైరాగి పాల్గొన్నారు.

ఆదాయంలో ఆర్టీసీ డిపో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-వినుకొండ: డిపో ఆర్టీసీ ఆదాయం జిల్లాలోని ప్రథమ స్థానం సాధించినట్లు డిపో మేనేజర్ ఎం.కోటేశ్వరావు నాయక్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా వేడుకలు అనంతరం వినుకొండ డిపో కి అదనంగా ఆదాయం రూ.21.82 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. డిపోకు చెందిన 100 ఆర్టీసీ బస్సులు 40 వేల కిలోమీటర్లు తిరిగి ప్రయాణికులకు మెరుగైన సేవలు, సకాలంలో పారదర్శకంగా అందించా మన్నారు. జిల్లాలోనే అత్యధిక ఆదాయం వచ్చేలా కృషి చేసిన ఆర్టీసీ అధికారులుకు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలిపారు. ఆర్టీసీ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్లనే మంచి ఫలితాలు సాధించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. అలాగే ఇంధనం పొదుపులో కూడా డ్రైవర్లు మంచి ఫలితాలు తెస్తున్నారని సిబ్బందిని డిపో మేనేజర్ అభినందించారు. గురువారం ఒకరోజు 21. 82 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా కార్గో పార్సిల్ సర్వీసును ప్రజలు మరింత ఆదరిస్తున్నారని, కార్గో పార్సిల్ సర్వీస్ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం 50 మంది కార్మికులతో ఒక కార్యక్రమం నిర్వహించి, బస్టాండ్ లో ప్రయాణికులకు మరింత అవగాహన కల్పించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. కాగా బస్టాండ్ లో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలు కోరుతున్నారు. దీనిపై కూడా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి అదనపు షెడ్డు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చంద్రశేఖర్, లక్ష్మయ్యలను విడుదల చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు : మహబూబ్ నగర్ జిల్లా, నారాయణ పేట మండలం చిత్తనూరిలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేసిన ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని జిల్లా పూల హక్కుల సంఘం నాయకుడు డాక్టర్ టి.రాజారావు డిమాండ్ చేశారు. పొన్నూరు పట్టణంలోని పౌర హక్కుల సంఘం కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే ఫ్యాక్టరీని రద్దు చేయాలని గత రెండు సంవత్సరాలుగా అక్కడి ప్రజలు కోరుతున్నారని పేర్కొన్నారు. ఎటువంటి ప్రజా సేకరణ జరుపకుండా ఏర్పాటు చేసిన కాలుష్య కారక ఇథనాల్ కంపెనీ రద్దుపై ప్రజలు చేస్తున్న శాంతియుత పోరాటానికి కులనిర్మూలనా పోరాట సమితి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దాసరి చంద్రశేఖర్, కుల అసమానతల నిర్మూలనా పోరాట సమితి రాష్ట్ర నాయకులు బండాల లక్ష్మయ్యలు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. గత ఆదివారం రోజు ఏక్లాస్ పూర్ గేటు దగ్గర కంపెనీ విషరసాయనాలను, వ్యర్థాలను తరలిస్తున్న ట్యాంకర్‌పై స్థానిక ప్రజలు జిల్లా కలెక్టర్, తహశీల్ధార్‌లకు ఫిర్యాదు చేశారన్నారు. అధికారులు స్పందించి కాలుష్య కారక కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణపేట డీఎస్పీ సాయుధ బలగాలతో వచ్చి ప్రజలపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచారన్నారు. ఇథనాల్ కంపెనీని రక్షించడానికే తెలంగాణా కేసీఆర్ ప్రభుత్వం ప్రజలపై ఇటువంటి అమానుషమైన దాడులు చేయటం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, దాసరి చంద్రశేఖర్, బండారి లక్ష్మయ్యలపై పెట్టిన అక్రమ కేసులను భేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట డీఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

మండలంలో సాగునీటి కొరత లేదు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలంలోని కొండమూది గ్రామంలో శుక్రవారం వరి పొలాలను జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బొద్దులూరి రంగారావు, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. అలవాల ఛానల్ ఆయకట్టు రైతులతో మాట్లాడి వరి పైరుకు నీటి సమస్య లేదని కాలువల్లో ఉన్న తూటాకు, కాడ అడ్డంగా ఉందని దానిని రైతులతో తొలగించారు. ప్రస్తుతం వరి పైర్లకు నీటి సమస్య లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఏవో దేగల వెంకట్రామయ్య, రైతులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జబితాలకు సహకరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రత్యేక సారాంశ సవరణ ప్రక్రియలో బాగంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో తప్పులు లేని జాబితా ఏర్పాటుకు రాజకీయ పార్టీల ప్రతినిదులు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వివిధ రాజకీయ పార్టి ప్రతినిదులను కోరారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయములోని యస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాలులో రాజకీయ పార్టీ ప్రతినిదులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాఫ్ట్ జాబితా ఈ రోజు విడుదల చేయడం జరుగుతుందని, వోటరు నమోదుకై ఫారం-6, వోటరు తొలగింపు కై ఫార్మ్-7 అలాగే సవరణలకై ఫారం-8 లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబితా ప్రకియ డిశంబర్-26 నాటికి పూర్తి కావాలన్నారు. జనవరి 5-2024 న తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు ప్రక్రియను బూత్ లెవల్ అధికారుల ద్వారా చేయాలన్నారు. డూప్లికేషన్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, గుర్తింపు పొందిన 8 రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అప్పుడు అభివృద్ధి చేయలేదు.. ఇప్పుడు నిరసనలా?

విశాలాంధ్ర-వినుకొండ: పదేళ్లు శాసనసభ్యులుగా ఉన్న జీవీ ఆంజనేయులు పట్టణంలో గాని, నియోజకవర్గంలో గాని ఒక్క అభివృద్ధి పని చేయలేక.. నేడు ఏదో నిరసన అంటూ మొఖానికి ముసుగులు వేసుకుని గ్రామాల్లో తిరుగుతున్నాడని, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 24వ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ వైయస్ఆర్ ప్రభుత్వం గడపగడపకు తిరుగుతూ అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేస్తున్నదన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసిందనుకుంటే ఓటేయండి లేకుంటే ఓటు వేయవద్దు అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే పట్టణంలో పలు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కొండపైకి ఘాట్ రోడ్, అలాగే పట్టణంలో గురుకుల పాఠశాల, షాది ఖానా, హాస్టల్, మోడల్ స్కూల్, రైతు బజార్, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి వంటి అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రస్తుత ఉన్న ముప్పై పడకల ఆసుపత్రి ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు నాలుగు అవార్డులు వచ్చావని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గంలో రెండు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని వారందరి సమస్యలు తెలుసుకుని అవి పరిష్కరించేవాడే ఎమ్మెల్యేగా చట్టసభలోకి అడుగుపెట్టే అర్హత ఉంటుందని. ఎమ్మెల్యే బొల్లా ధీమాగా మాట్లాడారు. ఎమ్మెల్యే తో పాటు కౌన్సిలర్ గౌస్ బాషా, షకీలా, వైస్ చైర్మన్ గాబ్రియేలు, జడ్పిటిసి స్వెనొం, మున్నా ,పి ఎస్ ఖాన్, డి.చెన్నయ్య , ఎం. రామతులసి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి ఈ వెంకయ్య, ఏ ఈ చంద్రశేఖర్, వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

కుడి జల విద్యుత్ కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఏపీ జెన్‌కో శ్రీశైలం కాంప్లెక్స్ చీఫ్ ఇంజినీర్ డీపీఎస్ఎస్ఎల్ కాంతారావు శుక్రవారం నాగార్జున సాగర్ కుడి జల విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించారు. ముందుగా జల విద్యుత్ కేంద్రంలో జరుగుతున్న పెన్ స్టాక్ సర్వీస్ మొదటి యూనిట్ గేట్ మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. పెన్ స్టాక్ గేట్ పనులను నవంబర్ 10 లోపు పూర్తి చేయాలని ఈఈ వైఎస్ఆర్కే ప్రసాద్‌తో చెప్పారు. అనంతరం ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఈఈ 327 యూనియన్ ఆధ్వర్యంలో సీఈ కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజారెడ్డి, ఏపీఎస్ఈఈ 327 యూనియన్ అధ్యక్షుడు ఎం.సాంబశివరావు, కార్యదర్శి బి.సూరజ్ చంద్, రామకృష్ణ, తిరుపతిరావు, ఎం.విజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు వేయించుకునేందుకు వైసీపీ యత్నం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : దొంగ ఓట్లు వేయించుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలు పెద్దఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. ఎన్నికల్లో ఒక్క ఓటుతోనే పార్టీలు, అభ్యర్థుల భవితవ్యాలు తారుమారు అవుతాయని.. అలాంటిది రాష్ట్రంలో 27 లక్షల అనుమానాస్పద ఓట్లు ఉన్నట్లు లెక్క తేలినా ఎన్నికల సంఘం వైపు నుంచి సరైన చర్యలు లేకపోతే ఎలా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల క్రతువుకు ఆయువుపట్టులాంటి ఓటర్ల జాబితాలో ఇన్ని అక్రమాలు, ఇన్ని లోపాలు చోటుచేసుకుంటే అసలు ఈసీ యంత్రాంగం ఏం చేస్తోందన్నారు. ఈ రాష్ట్రంలో ఓటుహక్కు పొందడం, ఉన్న ఓటుహక్కును కాపాడుకోవడం కూడా సగటు పౌరుడికి తలకు మించిన భారంగా మారిందన్నారు. ఈ పరిస్థితి మూలం ఎక్కడో, కారణం ఎవరో ముందు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేట 28వ వార్డు పరిధిలోని రాగన్నపాలెం, సుభాని నగర్‌లో గురువారం 'బాబుతో నేను' కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా ప్రత్తిపాటి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, మద్దిబోయిన శివ, మద్దుమాల రవి, షేక్ ఖాజా, షేక్ కరిముల్లా, షేక్ ఖాజా, షేక్ కాలేషా, నూతలపాటి రాంబాబు, శీలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఈపూరు : ప్రజా సమస్యలు తక్కువ వస్తే అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లని, సమస్యలు రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఓర్పుతో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని నరసరావుపేట జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా స్పందనలో వచ్చిన అర్జీలను అందించిన అర్జీదారులను, అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కారానికి ఏమి చేయాలనేది సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 20 అర్జీలు వచ్చాయని, ఎక్కువగా పంచాయతీ, రెవిన్యూ సమస్యలకు సంబంధించి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించక జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలను వాయిదాలు, ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బీఎల్ఓలు ఓటర్ల జాబితా నిర్ధారణ చేసేటప్పుడు పారదర్శకంగాను, ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సాంఘిక సంక్షేమ హాస్టళ్లను, ఈపూరు గ్రామంలో నూతనంగా నిర్మితమయ్యే ప్రభుత్వ వైద్యశాల భవనాలను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో శేషిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, తహశీల్ధార్ సుధాకర్, ఎంపీడీవో రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ

విశాలాంధ్ర-ఈపూరు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రైతు లకు వ్యవసాయ పరికరాలతో పాటు సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందజేస్తున్నదనీ రైతులు సద్వినియోగం చేసుకోవాని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఈపూరు ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం సహకారంతో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గోదామును మండలంలోని ఇనిమేళ్ళ గ్రామంలో వారు శుక్రవారం ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల బహుళ ప్రయోజన సౌకర్య గోదాము ఇనిమెళ్ల గ్రామ రైతులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. అనంతరం రైతులకు రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్, కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపేల దేవరాజు, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, ఈపూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చుండూరు వెంకటేశ్వర్లు, శాఖమూరి బుచ్చయ్య, గోలి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉప్పు బసవరాణి రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మీ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ రాగుల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు చిత్తూరు జిల్లా నగరిలో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఉమ్మడి జిల్లా జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచిందని, జట్టులో పాల్గొన్న బసవరాణి అత్యుత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని, నవంబర్ నెలలో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే పోటీలలో రాష్ట్రం తరపున పాల్గొననున్నట్లు తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన బసవరాణికి రాష్ట్ర పర్యాటక, క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదగా స్టార్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన బసవరాణిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముట్లూరి ప్రసాద్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు.

జేబీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జొన్నలగడ్డ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పాత్రికేయులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేరును ఆ పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడికొండ జయకుమార్ విజయవాడ కేంద్ర కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం జొన్నలగడ్డ విజయ్ కుమార్ సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 51 అసెంబ్లీ, ఆరు లోకసభ స్థానాల జాబితా విడుదల చేయగా అందులో సత్తెనపల్లి అసెంబ్లీ స్థానానికి తన పేరును ఖరారు చేశారన్నారు. తనపై నమ్మకంతో తొలుత నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించి అనంతరం పల్నాడు జిల్లా అధ్యక్షుడుగా ఇప్పుడు 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసే అవకాశాన్ని కల్పించారని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిత్యం ప్రజలతో ఉంటూ జై భీమ్ భారత్ పార్టీ తరుపున గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతాని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఎంపీ గోరంట్లపై ఫిర్యాదు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని సత్తెనపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌కి వ్రాత పూర్వకంగా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు అనుమోలు జయరాం మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గోరంట్ల మాధవ్‌పై కేసు నమోదు చేయాలన్నారు. ఆయన వ్యాఖ్యలు వెనుక దాగి ఉన్న కుట్రకోణాన్ని వెలికితీయాలన్నారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, లీగల్ సెల్ సభ్యులు కొల్లా వెంకటేశ్వరరావు మాట్లా డుతూ గోరంట్ల మాధవ్ అధినేత మెప్పు పొందటం కోసం చంద్రబాబు నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు షేక్ జానీ ఖాజావలి, దివ్వెల శ్రీనివాసరావు, తవ్వా హరినాథ్, ఉల్లం మధు తదితరులు పాల్గొన్నారు.

శివరామబ్రహ్మంకు నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : కేరళలో గుండెపోటుతో మరణించిన సత్తెనపల్లి వాసి యేలూరి శివరామబ్రహ్మం పార్థివ దేహానికి మాజీ శాసన సభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, ప్రముఖ న్యాయవాది పక్కాల సూరిబాబు నివాళులర్పించారు. ప్రముఖ బంగారు వ్యాపారి ఏలూరి పార్థసారథి కుమారుడు బ్రహ్మం కేరళలో ప్రకృతి వైద్యం కోసం వెళ్లి అక్కడ తీవ్ర గుండెపోటు రావటంతో అక్కడే మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించారు. మాదంశెట్టి వేదాద్రి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవరశెట్టి రవికుమార్, అన్నం మురళి, త్రిపురమల్లు మల్లేశ్వరరావు, జలీల్, ఈపూరి బ్రహ్మారెడ్డి, వెంగళరెడ్డి, చెంచురెడ్డి తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

కృష్ణారెడ్డి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-గురజాల : 23వ తేదీ అర్ధరాత్రి నగర పంచాయతీ జంగమహేశ్వరపురంలో దారుణ హత్యకు గురైన వైసీపీ కార్యకర్త కృష్ణారెడ్డి కుటుంబాన్ని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని, కచ్చితంగా కృష్ణారెడ్డి మృతికి కారకులైన వారికి త్వరలోనే శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతలు అమానుషంగా కృష్ణారెడ్డిని హత్య చేశారన్నారు. ప్రశాంతంగా ఉన్న గురజాలలో అలజడి సృష్టించాలని ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వైసీపీకి భారీ మెజారిటీ వచ్చే గ్రామంలో ఇంతటి దారుణమైన ఘటన జరగడం బాధాకరంగాను ఆశ్చర్యంగాను ఉందన్నారు.మృతికి కారణమైనవారికి శిక్ష పడేలా చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యెనుముల మురళీధర్ రెడ్డి, పొలు వీరారెడ్డి, షేక్ బడేజాని, మన్నెం ప్రసాదరావు, గాంధీ, పొలు వెంకట్ రెడ్డి, నాగుల్ మెస్త్రి, కాపూరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో ప్రదర్శనకు ముసాయిదా జాబితా

విశాలాంధ్ర-గురజాల : మండల పరిధిలోని రైతులందరూ సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రదర్శింపబడుతున్న ఈ క్రాప్ ముసాయిదా జాబితాలో తమ పేర్లను పునఃపరిశీలన చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంధ్యారాణి శుక్రవారం తెలియజేశారు. 2023 సంవత్సరానికి సంబంధించిన పంట నమోదు పూర్తయిందని, నమోదు చేసుకున్న రైతుల పేర్లు, పంట వివరాలు పట్ల అభ్యంతరాలు ఉంటే తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల వద్ద సంబంధిత అధికారులను సంప్రదించి లిఖితపూర్వకంగా అర్జీ అందజేస్తే వెంటనే సరిదిద్దుకొని అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ క్రాప్ ఖరీఫ్ 2023 సీజన్ సవరణ కోసం ఇది చివరి అవకాశమని, ప్రదర్శించిన తర్వాత ఎటువంటి మార్పులు చేయరని తెలిపారు.

అభ్యంతరాలు తెలపండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 20 గ్రామాలలో ఖరీఫ్‌లో సాగుచేస్తున్న పంటలకు ఈ పంట నమోదు పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారిణి శాంతి ఒక ప్రకటనలో తెలిపారు. పంట నమోదు చేసిన రైతుల జాబితాలను సామాజిక తనిఖీలో భాగంగా ఆయా రైతు భరోసా కేంద్రాలలో ఈ నెల 26 నుంచి 29 వరకు 4 రోజుల పాటు ప్రదర్శిస్తున్నట్లు ఆమె చెప్పారు. సంబంధిత రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29వ తేది లోపు రైతు భరోసా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకుల దృష్టికి తీసుకురావాలని తెలియచేశారు.

ఇంటింటికి నాణ్యమైన వైద్యం సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర - చీరాల : ఇంటింటికి నాణ్యమైన వైద్యం అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాణ్యమైన విద్య, వైద్యం పేదలకు అతి చేరువగా చేశారని శాసనసభ్యులు కరణం బల రామకృష్ణమూర్తి అన్నారు. చీరాల పాపరాజుతోట పరిధిలోని బోస్ నగర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం నడుస్తుం దని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయిం చుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, ఆర్బికే చైర్మన్ కావూరి రమణ రెడ్డి, కట్టా గంగయ్య, మునిసిపల్ డి.ఈ ఐసయ్య, సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - వేమూరు : గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన టీడీపీ నేత కట్టుపల్లి సాల్మన్ కుటుంబాన్ని శుక్రవారం మాజీమంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా సాల్మన్ ఆరోగ్య విషయాలను భార్య, కుమారుడిని అడిగి తెలుసుకున్నారు. సాల్మన్ రాజ్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఆయనతో పాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, పార్టీ నాయకులు కొండ్రు బుల్లయ్య, కోగంటి రాజేష్, ఎలవర్తి సురేంద్ర తదితరులు ఉన్నారు.

ఈ క్రాప్ బుకింగ్‌పై సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఖరీఫ్ సీజన్ సంబంధించి మండలంలోని 17 రైతు భరోసా కేంద్రాలలో రైతుల వివరాలు నమోదు చేశారని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ బుకింగ్ ఈ కేవైసీకి సంబంధించి రైతుల వివరాలు నమోదు చేసి జాబితాను తయారుచేసి వాటిని రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించారన్నారు. ఆయా గ్రామాల సంబంధించిన రైతులు ప్రదర్శించిన జాబితాలో తమ వివరాలలో ఎటువంటి తప్పులు ఉన్న ఈనెల 29లోపు గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఈ సీజన్‌కు సంబంధించి ఇదే చివరి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి,గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు నియామక పత్రాల అందజేత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గ పరిధిలోని అక్కాయపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మి పురం, యానాదిసంఘంల సచివాలయంలో నూతనంగా రెండు వాలంటీర్ పోస్ట్‌లకు ఎంపికైన జ్యోత్స్న,సాయి కుమార్‌లకు నియామక పత్రాలను శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ, వైకాపా నాయకులు జంగిలి వేంకట రామారావు, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బుజ్జిమ్మ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థులను కనిపెట్టిన పోలీసులు

ఇంకొల్లు పోలీసులను అభినందించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : అదృశ్యమైన ముగ్గురు విద్యార్థులను ఐదు గంటల వ్యవధిలో ఇంకొల్లు పోలీసులు కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు ఇంకొల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గురువారం ఉదయం 10 గంటలకు పాఠశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించి పట్టణంలో వెతికిన ఆచూకీ లభించలేదు. అదేరోజు రాత్రి 11 గంటలకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకొల్లు ఎస్సై షేక్.నాయబ్ రసుల్ పిర్యాదు చేయగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో మూడు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పర్చూరు పోలీస్ స్టేషన్ గస్తీ సిబ్బంది బస్టాండ్‌లో శుక్రవారం తెల్లవారుఝామున 4 గంటల సమయంలో విద్యార్థులను గుర్తించి ఇంకొల్లు ఎస్సైకి సమాచారం అందించారు. ముగ్గురు విద్యార్థులకు ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. అతి తక్కువ వ్యవధిలోనే విద్యార్థుల ఆచూకీ కనుగొన్న ఇంకొల్లు ఎస్సై సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, వారి బంధువులు జిల్లా ఎస్పీ,ఇంకొల్లు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్య భారతి డిగ్రీ కళాశాల విద్యార్థినికి కాంస్య పతకం

విశాలాంధ్ర - చీరాల : సరైన రన్నింగ్ ట్రాక్ చీరాలలో అందుబాటులో లేనప్పటికీ పట్టుదలతో కష్టపడి దక్షిణాది ప్రాంతీయ అథ్లెటిక్స్‌లో 1600 మీటర్ల 400 రిలే పోటీలలో కాంస్య పతకం సాధించడం అభినందనీయమని మహాలక్ష్మి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని చైతన్య భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు అన్నారు.చీరాల చైతన్య భారతి డిగ్రీ కళాశాలలో బిఎస్సి ప్రథమ సంవత్సరం చదువుతున్న మహాలక్ష్మి కాంస్య పతకం సాధించినందున కళాశాలలో అభినందన సభ నిర్వహించి యాజమాన్యం విద్యార్థినిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సోమేశ్వరరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం సౌత్ జోన్, ఇండియా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో కాంస్య పతకం రావడం సంతోషకరమని, కేవలం చదువేకాకుండా అన్నిరంగాలలో విద్యార్థులను కాలేజి యాజమాన్యం ప్రోత్సహిస్తుందన్నారు.ఆటలలో చిన్నప్పటి నుండి ప్రోత్సాహం అందించి పథకాలు సాధించే విధంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలన్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 15,16,17 తేదీలలో తెలంగాణ, హన్మకొండలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థినికి కాంస్య పతకం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం రాంబాబు, సురేష్,ఉమ్రాన్, అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు,అధ్యాపకేతర సిబ్బంది,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్: కలెక్టర్

విశాలాంధ్ర - రేపల్లె : ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రత్తిపాటి సీతా రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్నాకు చెబుదాంలో భాగంగా ప్రజలకు మేలు చేసేందుకు జిల్లా యంత్రాంగమంతా ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. మండలపరిధిలో ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో వచ్చిన అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగ్గా ఉండాలని సూచించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ కింద పట్టణ ప్రాంతం నుంచి 113 అర్జీలు, గ్రామీణ ప్రాంతాల నుంచి 198 అర్జీలు నమోదయాయని తెలిపారు. 16 అర్జీలు పునరావృతం కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు సరిగ్గా లేదన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుండా క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ఏం పని చేస్తున్నారని నిలదీశారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డిఓ హెలా షారోన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తహసిల్దార్ మల్లికార్జునరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వెల్లువ

శుక్రవారం నిర్వహించిన ప్రజా ధర్బార్‌లో సమస్యలు వెల్లువెత్తాయి. పట్టణానికి చెందిన శివపార్వతి అనే మహిళ, చిన్నగంజాం మండలంలో తనకు ఉన్న 22 సెంట్ల భూమికి సంబంధించి సర్వే నంబర్ అసైన్డ్‌లో పడిందని గత మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.కుటుంబ సభ్యులు సహజ మరణం చెంది 20 నెలలు గడుస్తున్నా ఇంతవరకు వైఎస్సార్ భీమా అందలేదని పొలిశెట్టి గోపాలరావు అర్జీ అందజేశారు.భట్టిప్రోలు మండలం ఓలేరుకు చెందిన రోజా అనే మహిళ పొలాలకు వెళ్లే డొంక రోడ్డు సమస్య పరిష్కరించాలని ఫిర్యాదు చేశారు. డ్వాక్రా మహిళలు పేరుతో దొంగాలోన్లు తీసుకొన్నా వారి మీద చర్యలు తీసుకోని పేద మహిళలకు న్యాయం చేయాలని అర్జీ ఇచ్చారు. జగనన్న కాలనీలో రిక్షాకార్మికుడి బార్య పేరుతో ఇళ్ల స్థలం ఇచ్చారు. ఆమె చనిపోతే భర్తపేరుతో ఇళ్ల పట్టా పేరు మార్చి ఇస్తామని గత 2 సంవత్సరాలు నుంచి చెప్పి ఇప్పుడు ఇళ్ళస్థలం రద్దు చేశారని రిక్షా కార్మికుడు అర్జీ అందజేశారు. మండలంలోని పేటేరు గ్రామంలో చేనేత కార్మికుడు ఇంటిలో సాధారణంగా ఉపాయేంగిచే విద్యుత్తు వస్తువులే ఉన్నప్పటికీ అదనపు లోడు పేరుతో 2023 సెప్టెంబరు నెలలో రూ.6700లు అదనపు బిల్లు కట్టాలని విద్యుత్ అధికారులు నోటీసు ఇవ్వడం జరిగింది, అదనంగా విద్యుత్ బిల్లులు వేసినా రూ.6,700లు రద్దు చేయాలని అర్జీ ఇచ్చారు. ఉప్పుడి రైతు భరోసా కేంద్రం పరిధిలో పీఎం కిసాన్ డబ్బులు గత రెండు పర్యాయాలు డబ్బులు పడకపోవడంతో రైతు భరోసా కేంద్రానికి, అగ్రికల్చర్ కార్యాలయం దగ్గరికి వెళ్లినప్పటికీ ఎఫ్.టి.ఓ నాట్ ప్రాసెస్ అనే టెక్నికల్ కారణం ఉందని చెపుతున్నారు, దానితో ఆగిపోయనా పీఎం కిసాన్ డబ్బులు పడేలాగా చూడాలని ఆర్జీ అందజేశారు.

సీనియర్ నాయకులకు పార్టీ ప్రోత్సాహం: మోపిదేవి

విశాలాంధ్ర - రేపల్లె : పార్టీలో క్రియాశీలంగా పనిచేసిన సీనియర్ నాయకులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. పట్టణంలోని ఇసుకపల్లి మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా ఎంపికైన దేవగిరి సాంబయ్య ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మోపిదేవి మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. కుల,మతాలు, రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్యలపై స్పందించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు అందరితో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు.

యార్డ్ చైర్మన్‌గా సాంబయ్య ప్రమాణ స్వీకారం

మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేసి సాగునీరు అందించారని తెలిపారు. తీరప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు ఎంతో కృషి చేశారని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే ఆశయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జున రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి రైతులు సూచనలు పాటించండి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పైరుకు నీరు అందని పరిస్థితి ఉందని రైతులు సూచనలు పాటించి పంటను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి సుమంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరు బాగా పిలకల దశ నుండి చిరు పొట్ట దశలలో ఉందని నేలలో తేమ లేకపోతే చిరుపొట్ట దశలో వేయవలసిన ఎరువులు మోతాదు వేయరాదన్నారు. రైతులు పొటాషియం,నైట్రేట్ 3-5 గ్రాములు లీటర్ నీటికీ, యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి లేదా డిఎపి 10 గ్రాములు లీటర్ నీటికి పంటపై పది రోజుల వ్యవధిలో రెండు మూడు దఫాలుగా పిచికారి చేస్తే కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. మిరప వేసిన రైతులు పంట బెట్టకు గురైనప్పుడు,మొక్కల ఎదుగుదల కోసం యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి పొటాషియం నైట్రేట్ ద్రావణం లీటరు నీటికి 3-5 గ్రాములు పంటపై పిచికారి చేయాలన్నారు. బిందు సేద్యపు విధానంలో తడులు ఇవ్వడం ద్వారా నీరు ఎరువులు ఆదా చేసుకోవడమే కాకుండా నాణ్యమైన అధిక ఫలసాయాన్ని పొందవచ్చన్నారు.పంటకు నీరు అందించడం వలన కలుపు నియంత్రణలో ఉండడమే కాకుండా చీడ పీడలు తాకిడి కూడా తగ్గుతుందని ఆయన తెలిపారు.

జగన్ మద్యం వల్లే దాడులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మద్యపాన నిషేదం హామీ మరిచిన సీఎం జగన్ ప్రభుత్వం తాయరైయ్యే మద్యం వల్ల రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ విమర్శించారు. మద్యం మత్తులో భర్త చేతిలో గాయపడిన విజయలక్ష్మి పురం 16వ సచివాలయం వాలంటీర్ బిల్లా గ్లోరీని జెల్డి భాగ్య శ్రీధర్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంగాల్ రాయుడుతోటలో నివాసముంటున్న మహిళా వాలంటరీపై భర్త బిల్లా శామ్యూల్ విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన గురువారం రాత్రి చంగాల్ రాయుడు తోట ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. శామ్యూల్ మద్యానికి బానిసై పనులకు వెళ్లకుండా తరచూ డబ్బులు కోసం వేధిస్తూనే ఉంటాడని గ్లోరీ తెలిపిందన్నారు. కూతురు చదువు కోసం ఇచ్చిన ట్యాబ్ కూడా తాకట్టు పెట్టాడని చెప్పిందన్నారు. కత్తితో దాడి చేయటంతో మెడ వెనక బాగాన, ముందు బాగాన,కుడి చేయి మనికట్టు కింద తీవ్ర గాయాలయ్యాయన్నారు.మద్యానికి బానిసై యువత చెడు మార్గాలు పడుతున్నారని మద్యపాన నిషేధం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాలనకే ప్రజాదర్బార్: ఎంపీ

విశాలాంధ్ర - రేపల్లె : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా పరిపాలన యంత్రాంగం ప్రజల వద్దకు వచ్చిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు చెప్పారు.జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం శుక్రవారం రేపల్లె మండలం ప్రత్తిపాటి సీతా రామయోగిని కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధ్యక్షతన జరిగింది. మండలంలోని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వయంగా స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించారు.మరికొన్నిటిని పరిశీలన,విచారణకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ ప్రజలకు నివాస స్థలాలు, రేషన్ కార్డుల వంటి సుదీర్ఘకాల సమస్యలన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన ద్వారా శాశ్వతంగా పరిష్కారం అయ్యాయన్నారు.సీఎం ఆదేశాల మేరకు సచివాలయాల సిబ్బంది ప్రజలకు మంచి సేవలందిస్తున్నారని తెలిపారు. మండలంలో సమస్యలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా ప్రజలు ఎంతో మేలు పొందుతున్నారని వివరించారు. ప్రజలకు మేలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సి.హెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డిఓ హెలా షారోన్, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తహసిల్దార్ మల్లికార్జునరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాబు అక్రమ అరెస్టు ప్రజలకు వివరించాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇంతవరకు ఆధారాలు చూపకుండా అరెస్టు చేసి జైలుకు తరలించారని దీనిపై ఇంటింటికి తిరిగి, కరపత్రాలను అందించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక అభిమానుల గుండెలు ఆగిపోతే వారిని పరామర్శిస్తూ నిజం గెలవాలి అని యాత్ర చేస్తుంటే వైకాపా నాయకులు విమర్శించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, గుర్రం వెంకటేశ్వర్లు, గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం,కౌతరపు జనార్ధన్ రావు, గజవల్లి శ్రీనివాసరావు, డేటా నాగేశ్వరరావు, జనసేన నాయకులు గూడూరు శివరామ ప్రసాద్, మమిడాల శ్రీనివాసరావు,తెదేపా,జన సేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలవ్వండి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : రక్తదానం చేసి మరోకరికి ప్రాణదాతలు కావాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగం గా ఎస్పీ సూచన మేరకు శుక్రవారం పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ గుంటూరు వారి సారథ్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లలో, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, పౌరులు, ఆటో డ్రైవర్లు 174 మంది రక్తదానం చేశారు.రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ అభినందించి ఫలాలు, ఫ్రూట్ జ్యూస్‌ను అందజేశారు. సమాజసేవకు గుర్తుగా వారికి సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 31వ తేది వరకు జిల్లాలో నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ గుంటూరు వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి అందిస్తుంటారన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు శరీరంలో ఎర్ర రక్తకణాల సంఖ్యను పెంచడానికి ప్రతి 15 నుంచి 20 రోజులకు ఒకసారి తప్పనిసరిగా రక్తం ఎక్కిస్తూ ఉండాలన్నారు. దేశంలో రక్త నిల్వల కొరత ఉందని దానం చేసే ప్రతి ఒక్క రక్తపు బిందువు మరొకరికి ప్రాణం పోసే అమృత బిందువు అవుతుందన్నారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆటో రిక్షా డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారన్నారు. మొత్తం 174 మంది రక్తదానం చేశారన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్‌లు అందించడం జరిగిందన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తం కొరత ఏర్పడకుండా రక్తదానం చేయుటకు మనం ముందుండాలన్నారు. రక్తదానం చేసి ఇ ఇతరులచే చేపించి ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి ప్రాణం పోయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.రక్తదానం విషయంలో అపోహలు పడవద్దని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు, ఏ.ఆర్ డీఎస్పీ ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ ,ఎస్.బి సిఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథరావు ,వెల్ఫేయిర్ ఆర్.ఐ బి. శ్రీకాంత్ నాయక్ ,హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో శుక్రవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ముద్దపాటి చంద్రశేఖర్ (శంకరన్న) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి అద్దంకి వైసీపీ ఇన్చార్జి శ్యాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు చైతన్యను ఘనంగా స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులమతాలకు పార్టీలకు అతీతంగా దేవాలయాల నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ప్రజలంతా పాలు పంచుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. గ్రామంలో దేవాలయాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య,గ్రామ సర్పంచి జూపల్లి రాఘవరావు,మాజీ సర్పంచ్ అబ్బారెడ్డి బాలకృష్ణ,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి,అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.మండలంలోని నిజాంపట్నం గ్రామం శివారు తోటలబారులోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అందులో భాగంగానే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతున్నట్లు చెప్పారు.కాంట్రాక్టర్లు త్వరితగతిన రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం ఆ ప్రాంత స్థానికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మార్కండేయులు, మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్,వైసీపీ యువజన నాయకులు అన్వర్,మిరియాల యేసు,విద్య కమిటీ చైర్మెన్ ఆనందరావు,పంచాయితీ రాజ్ ఏ.ఈ చక్రవర్తి, సచివాలయం సెక్రెటరీ రమేష్, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికపై జరిగిన సంఘటనపై నివేదిక ఇవ్వండి

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలో ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. పట్టణ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటనపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తీవ్రంగా ఖండిం విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. పాఠశాలలో బాలికపై జరిగిన సంఘటనపై పూర్తిగా విచారించి మూడు రోజుల్లోపు నివేదికను అందించాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నివేదిక ఆధారంగా విచారణ జరిపి బాలికలపై అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బాలికలపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులు పిల్లలను కని పెంచుతారు కానీ వారికి ఉన్నతమైన విద్య అందించి బంగారు భవిష్యత్ కి పునాదులు వేసేది గురువులన్నారు. నిచమైన బుద్దులు ప్రదర్శిస్తూ సభ్య సమాజానికి కొంత మంది ఉపాధ్యాయులు మచ్చ తెస్తున్నారన్నారు ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆధికారులను సూచించారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నియోజవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో నిజం గెలవాలి - సైకిల్ యాత్ర పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి నరసాయపాలెం గ్రామంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వరకు పార్టీ నాయకులతో కలిసి సైకిల్ యాత్ర చేశారు. మార్గమధ్యలో బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ విధానాలను అవలంబిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రానున్న ఎన్నికలలో వైసిపీ ఓడిపోతుంది అనే భయం తో చంద్రబాబు గారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు.రాష్ట్రము లోని వ్యవస్థలఅన్నిటిని నిర్వీర్యం చేస్తూ జగన్ పాలన సాగిస్తున్నారన్నారు.వేలకోట్ల ప్రజాధనాన్ని దోచేసి, పదేళ్లుగా కోర్టులను మభ్యపెడుతూ తప్పించుకు తిరుగుతున్న ఆర్థిక నేరస్థుడు జగన్ రెడ్డి అని అన్నారు.45 ఏళ్ల తన జీవితాన్ని తెలుగువారి అభ్యున్నతికి, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి దారపోసిన మచ్చలేని నాయకుడు చంద్రబాబు జైలు పాలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, బాపట్ల మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ కల్పన చేసిన చంద్రబాబుపై నిందలా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బల్లికురవ : స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ తెచ్చి యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగ అవకాశాలు కల్పించిన చంద్రబాబుపై వైసీపీ నిందలు వేసి అక్రమ కేసులతో జైలుకు పంపిచిందని ప్రజాతీర్పు వైసీపీకి చెంపపెట్టులా మారే రోజులు అతి దగ్గర్లో ఉన్నాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే గొట్టిపాటి సైకిల్ యాత్ర 14వ రోజు బల్లికురవలో సాగింది. గొర్రెపాడులోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, అంకమతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రారంభమై సైకిల్ యాత్ర కూకట్లపల్లి,గుడిపాడు మీదుగా సుజాత నగర్,రామాంజనేయపురం, భూసావారిపాలెం,ముక్తేశ్వరం, సూరేపల్లి గ్రామంలోని ఎస్సీకాలనీ వరకు సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు హయంలో నైపుణ్యత కలిగిన యువతను అత్యధికంగా అందించిన రాష్ట్రంగా వరసగా 3 సంవత్సరాలు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. దాదాపు 2.70 లక్షల యువత శిక్షణ పొంది 60 వేలు పైగా యువత ఉద్యోగాలు వచ్చాయని ఆ ఫలితాలను జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఫైబర్ పై ఖర్చు రూ.280 కోట్లు ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ. 900 కోట్లు ఆదాయం తింటూ నేడు అవినీతి జరిగిందంటూ అక్రమ కేసులు మోపుతున్నారని తెలిపారు. మేనిఫెస్టోలో, పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీపై ప్రజల్ని వంచించారని ,ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటిరోజు నుండే ప్రజాగ్రహం చూరగొన్న ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతాడన్నారు. దశలవారీగా మద్యపాన నిషేధం అని గద్దెనెక్కి ప్రజలు మద్యం తాగితే తప్ప ప్రభుత్వం నడపలేని స్థితికి తీసుకు వచ్చాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ప్రభుత్వ నాలుగున్నరేళ్ల కాలంలో కేవలం మద్యంపై వచ్చిన ఆదాయం దాదాపుగా 91.345కోట్ల రూపాయలు అని తెలిపారు. ఈఏడాది 2024సంవత్సరం చివరికి మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 1,06,000కోట్ల రూపాయలు అని మద్య నిషేధం అంటే మద్యంపై లక్ష కోట్లు సంపాదించడమా ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. గుండ్లకమ్మ గేట్లు పోవడంతో ఇటు రైతులకు దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు అందకుండా ప్రజలకు తాగునీరు అందకుండా, జాలర్లకు జీవనోపాధి లేకుండా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని, వైకాపా నేతలకు మాత్రం కాసులు కురిపిస్తున్నాయని ఇష్టారీతిన ఇసుక దోపిడీ చేస్తూ రోజుకు వందలాది టిప్పర్లు అమ్ముకొని డబ్బులు గడిస్తున్నారని, చేపల వేట పై చివరి సాగించే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చెందిన ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లలో 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. ఇంధన ఛార్జీలు, ఇంధన సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు అంటూ మొత్తంగా రూ.20 వేలకోట్ల భారం వైసీపీ ప్రభుత్వం ప్రజలపై మోపింది. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి యస్.సి సోదరులపైనే యస్.సి-యస్.టి కేసులు మోపారని తెలిపారు.ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళింపు ,బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం మంగళం, క్రిస్మస్ కానుక, కార్పొరేషన్ ద్వారా ఇన్నోవా కార్లు, ట్రాక్టర్లు,రాయితీ లోన్లు అందించారని తెలిపారు. విదేశీ విద్య పథకానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరు తీసేసి తన పేరు పెట్టుకున్న అసమర్థ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తంచేశారు.దళితుల అనేక ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన 26 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశారని చెప్పారు.ప్రతి పౌరుడు ఓటు వేసే ముందు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందో వారికి ఓటు వేయాలని,రేపు వేయబోయే జరగబోయే ఓటు రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమలు జరిగేలా ఉండాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు.